# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 20 జనవరి, 2025 | పేజీలు : 06


## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కడియం కావ్య



**ప్రజాపక్షం/ హన్మకొండటౌన్ :** దివ్యాంగుల ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం జిల్లా కమిటిచే రూపొందించబడిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను హనుమకొండలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బిల్ల మహేందర్ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలపై ఎంపితో చర్చించారు. అనంతరం కడియం కావ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కారం కోసం తన వంతు కృషి అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు నున్న నరసమ్మ, బోనగిరి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపురెడ్డి వాసుదేవరెడ్డి, డా. లక్కిరెడ్డి సత్యం, కోశాధికారి బొప్పి ఉమారాణి, సభ్యులు పోలసాని వెంకటేశ్వర్లు, చిగురు మామిడి రాజమౌళి, సుధాకర్, తిరుమలేష్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపుల నిర్వహణ

## అభినందనీయం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/గణపురం:** ఆరోగ్యకరమైన సమాజం కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్ ల నిర్వహణ అభినందనీయమని పాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భూపాలపల్లి వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ంద్ర సత్యనారాయణ రావు మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజం కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్ ల నిర్వహణ అభినందనీయమని అన్నారు. కంపెనీలో పనిచేసే ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఈరోజుల్లో పని ఒత్తిడి, కుటుంబ పరమైన బాధ్యతల్లో పడి చాలామంది అనారోగ్యాల పాలవుతున్నారని, వారి సౌకర్యార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమాన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, సింగరేణి ఓసి త్రీ మేనేజర్ బిక్షమయ్య, ఎస్ఓ 2 జిఎం కవీంద్ర, గణపురం తహాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంఈఓ ఉప్పలయ్య, వెల్ఫర్ ఆఫీసర్ సాయి కృష్ణ, కిషోర్,ఫిట్ సెక్రటరీ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

కమ్యూనిస్టుల త్యాగాలు వెలకట్టలేనివి అని కొనియాడారు. పేద ప్రజలకు కూడు, గూడు, భూమి కోసం అనేక పోరాటాలు చేసి పేదప్రజల పక్షాన నిలిచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదే. కమ్యూనిస్టులు ప్రజల్లో ఉండి ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలి.
సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

వివరాలు మెయిన్‌లో...



చాడ వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న జిల్లా కార్యదర్శి మంద పవన్



ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో

## ప్రత్యేక అనుబంధం

### తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పి పోతరాజు సాయి చైతన్య

**ప్రజాపక్షం/గణపురం:** వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఆలయ అభివృద్ధిలో ఎల్లవేళలా పాలుపంచుకుంటామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పి పోతరాజు సాయి చైతన్య ఐపిఎస్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో సాయి చైతన్య, కీర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, వేద పాఠశాల విద్యార్థి అఖిల్ సాయిలు, కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. గత సంవత్సరం ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుని సాయి చైతన్య, కీర్తి దంపతులు తమ సొంత ఖర్చులతో ప్రతిష్టించారు. మొదటిసారి దంపతులు ఆలయాన్ని సందర్శించి మొదట గణపతిపూజ నిర్వహించిన నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి శ్రీభవానీమాతకు పట్టువస్త్రలు చీరేసారె సమర్పించారు. అనంతరం పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు పూలమాలలతో సాయి చైతన్య, కీర్తి దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## గోపాల్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన చాడ



**ప్రజాపక్షం /హుస్నాబాద్ :** సీనియర్ జర్నలిస్టు చిట్టిగోపాల్ రెడ్డి మరణం చాల బాధకరమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి దిగ్బ్రంభ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో చిట్టి గోపాల్ రెడ్డి ఇంటికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరమార్శించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘననివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గోపాల్‌రెడ్డికి నాతో ఉన్న అనుబందాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. గోపాల్‌రెడ్డి జర్నలిస్టుగా, కాకుండ, వివేకనంద విద్యలయం ఏర్పటు చేసి ఎంతో మందికి విద్యనందిచిన గోప్ప వ్యక్తని అన్నారు. ఆయన ఈ ప్రాంతంలో నక్సలైట్‌ప్రభావితం ఉన్న సమయంలో ఆయన ఎంతో ధైర్యంతో ఎన్నో కథనాలను వ్రాసి ఎవ్వరి భయపడకుండ నిక్కచ్చిగా వ్యవహరించిన జర్నలిస్టుగా మంచి పేరు సంపాదించారిని అన్నారు. అలాగే రాజకీయంలో ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. గోపాల్‌రెడ్డి మరణం ఈ ప్రాంతప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి సిపిఐ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాసిపిఐ కార్యదర్శి మర్రి వెంకటస్వామి, మండల కార్యదర్శి గడిపె మల్లెశ్, జాగీరు సత్యానారయణ, సంజీవ రెడ్డి సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/చిట్యాల:** నాలుగు పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో సర్వేను పగడ్బందీగా అధికారులు నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం మండలంలోని లక్ష్మీపురం తండా తిరుమలాపురం గ్రామాలలో సందర్శించి

తరువాయి 2లో

# లబ్ధిదారుల జాబితా క్షేత్రస్థాయిలో పరిశీలన

భూపాలపల్లి ఎమ్మెల్యే
గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/గణపురం:** ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ ను స్వయంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 26న రిపబ్లిక్ డే పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఫీల్డ్ విజిట్ ను పరిశీలించి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాలల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, క్షేత్రస్థాయిలో గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ భాస్కర్, కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంపై జరిగే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీ కాంతరావు



**ప్రజాపక్షం/ హనుమకొండ :** అనాదిగా కొనసాగుతున్న సనాతన ధర్మాన్ని వ్యతిరేకించే శక్తులు ఆ ధర్మాన్ని చెడ్డవిగా చూపుతున్నాయని వాటిని సంఘటితంగా ఎదర్కోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నేత కెప్టెన్ లక్ష్మీ కాంత రావు పిలుపునిచ్చారు. వరంగల్ పబ్లిక్ స్కూల్ సమావేశ మందిరంలో ఆదివారం నాడు నిర్వహించిన ఆబోపా సంస్థ(ఆల్ బ్రాహ్మణ్ అఫిషియల్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ )తొమ్మిదవ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం సర్వే జన సుఖినోభవంతు అంటే అందరి హితాన్ని కోరుతుందని ఆయన స్పష్టం చేశారు. దేవదేతలు క్షత్రియులు, ఇతర వర్గాల వారైనప్పటి వారిని కొలిచేది ప్రజలందరని అదే అందులో ముఖ్యంగా బ్రాహ్మణులు, ఇతర వర్గాల ప్రజలని తెలిపారు. కొన్ని ప్రసార మాధ్యమాలలో ఈ అంశంపై పదేపదే డిబేట్లు జరగడం సనాతన ధర్మంపై ఎవరి అభిప్రాయాలను తెలపడం జరుగుతుంది. ఈ అంశంలో వక్రీకరించి మాట్లాడే సరైన సమాదానం చెప్పాలని కోరారు. తొమ్మిది సంవత్సరాల కాలంగా ఆబోపా అనేక కార్యక్రమాలు చేపట్టి సభ్యుల మన్ననలు పొందుతున్నదని కెప్టెన్ కొనియాడారు. సభాధ్యక్షులు ఆబోపా అధ్యక్షుడు లయన్ మోత్కూర్ మనోహర్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేళ సంఘంలో తమ వృత్తిలో సేవలంది ఉద్యోగ విరమణ చేసిన వారితో పాటు నిష్టాతులై వారిని ఎంపిక చేసి తగిన గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఈ అవార్డులు కడిపికొండకు చెందిన కొండపర్తి కీ.శే.కొండర్తి మాధవరావు రిటైర్డ్ టీచర్, కొండపర్తి సుధాకర్ రావు వాయుసేన మాజీ ఉద్యోగి స్మార్కార్థం వారి కుటుంబ సభ్యులు అందచేశారని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ గణిత శాస్త్ర మాజీ అధిపతి యస్.యస్.వి.యన్.శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబాలు ఆర్థికంగా,ఉద్యోగ పరంగా నిలదొక్కుకోవాలంటే వారి ఆలోచనా విధానాలు మార్చుకోవాలని పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా జీవన విధానాన్ని అకవర్చుకోవాలని కాని పూర్వకులనుండి వస్తున్న సాంప్రదాయాలకు దూరం కాకుడదని కోరారు. ఉత్తర భారతదేశంలో అనేకమంది బ్రాహ్మణులు ఉపాధిలేక తాము ఎంచుకున్న జీవన విధానం కొనసాగిస్తున్నారని తెలిపారు. తాను ఉద్యోగ విరమణ చేసిన తరువాత ఎక్కువ సమయాన్ని పేద వారికి తనకున్న పరిజ్ఞానాన్ని పెంచేందుకు అదేవిధంగా అష్టావధానాలకొరకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. వాయు విభాగానికి చెందిన శ్రీహర్ష తన ఉద్యోగ జీవితంలో వాయుసేన ద్వారా దేశానికి సేవలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వర రావు, సీనియర్ జర్నలిస్టు పి.వి.మదన్ మోహన్, చిట్టంపల్లి రవీందర్ రావు,కొండపర్తి రవీందర్, శ్రీనివాసరావు ముసిపట్ల, మోత్కూరి వెంకట్, ప్రవీణ్, జితేంద్రరావు, మహేందర్, ప్రవీణ్ ,ధరణీధర్ రావు, ముదిగొండ యస్ శర్మ, రంగారావు మల్లంపల్లి, కొండపర్తి శ్రీధర్ ,ఇందిరాదేవి, రమాదేవి, మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన

జన సేన జిల్లా నాయకుడు
ఆకుల శ్రీకాంత్



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండల కేంద్రంలో జనసేన పార్టీ రాజకీయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రజలకి కల్పించిన పంచాయతీరాజ్ విధుల గురించి అలాగే ప్రాథమిక హక్కుల గురించి జనసైనికులకి వివరించడం జరిగిందన్నారు. వార్డ్ మెంబర్, సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ పోటీ చేయడానికి కావాల్సిన అర్హతల గురించి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సుమారు యాభై మంది జనసేన సైనికులు పాల్గొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ఎప్పుడైతే నాయకుడికి తెలుస్తాయో అప్పుడే ప్రజల తరుపున ప్రజల హక్కుల కొరకు పోరాడగలడని తెలిపారు,రాజ్యాంగం కల్పించిన హక్కులు జనసైనికులకి తెలియజేశారు. రాబోయే రోజులలో ప్రతి జనసేన సైనికుడు ఒక నాయకుడై ప్రజల తరుపున ప్రజల హక్కుల కోసం,ప్రజా సమస్యలపై పోరాడుతారని తెలియచేసారు. పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అని, పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి జరుగుతుందని తెలియచేస్తూ పంచాయతీరాజ్ విధులు గురించి తెలియచేసారు. వాటిలో ముఖ్యంగా వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, విద్య, రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, చిన్న తరహా గ్రామీణ పరిశ్రమలు, పేదరిక నిర్మూలన గురించి,మహిళా,శిశు సంక్షేమం, బలహీన వర్గాల సంక్షేమం, షెడ్యూల్ కులాల సంక్షేమం గురించి తెలియజేశారు. వీటిని ప్రజలకి అందేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ,వీటిలో ఏ ఒక్కటి అందకున్నా ప్రజాప్రతినిధులని అడిగే హక్కు ప్రజలకి ఉంది అని తెలియచేసారు. ప్రజలకి వారి హక్కులు తెలియచేస్తూ, ప్రజలకి ప్రశ్నించే గుణం అలవాటు చేస్తూ ప్రజా సమస్యలపై,ప్రజల హక్కుల కొరకు జనసేన పోరాటం చేస్తుందని, అధికారం కంటే అవినీతి రహిత పాలనా కోసమే జనసేన పోరాటం చేస్తుందన్నారు. జనసేన సైనికులు నిమ్మల ప్రవీణ్, చారీ, మహిపాల్, దుడం రాజు, సాధిక్, రాజేష్, మనోజ్, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సర్వేను నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు పథకాల సర్వే అధికారుల పనితీరు పరిశీలించి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా క్షేత్రస్థాయిలో సర్వే పకడ్బందీగా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయ్యాలని తెలిపారు.కార్యక్రమంలో మండల తహశీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఆర్ఐ బాస్కర్ల రాజు, ఏఈఓ రమణకు మార్, పంచాయితీ కార్యదర్శులు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 80 నాటు కోళ్లు మృతి



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామానికి చెందిన బండెల వెంకటేష్ (బన్నీ)గత కొన్ని రోజులుగా నాటు కోళ్ల పెంపకం చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 3 కుక్కలు ఫారంలోకి చొరబడి 80 నాటు కోళ్లను కొరికి చంపివేసాయి. ఒక్కోకోడి కిలోన్నర వరకు ఉంటుందని, కుక్కల దాడిలో సుమారు రూ.40 వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

## దైద వెంకన్నను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన ప్రకృతి ప్రేమికుడు, హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం రాబోయే భావితరాల కోసం కొన్ని లక్షల మొక్కలు నాటి వాటిని రక్షించుకుంటూ నేడు వాటిని వృక్షాలు చేశాడని తెలిపారు. నేటి యువతీ, యువకులకు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని మొక్కలు నాటాలన్నారు.సమాజసేవలో యువత కృషి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలతో ఎం. యాకన్న, పద్మం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రక్ డ్రైవర్‌కు ఆర్థిక సహాయం




**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని ఓసి త్రీ లో ఇటీవల వాల్వో ట్రక్ యాక్సిడెంట్లో మృతి చెందిన ట్రక్ డ్రైవర్ అన్వర్ పాషా కు ఓసి త్రీలో పనిచేసే మూడు షిఫ్టు ట్రక్ డ్రైవర్లు అందరు కలిసి 86000/ వేల రూపాయలు ఓసి త్రీ యూనియన్ నాయకులు ట్రక్ డ్రైవర్స్ అందరూ కలిసి అన్వర్ పాషా స్వగ్రామం గణపురంలో వారి ఇంటివద్దకు వెళ్లి భార్య యాకుబీ కుమారులు అసిన్ అరిన్ లకు ఆర్థిక సహాయం అందజేశారు. ఓసి త్రీ యూనియన్ నాయకులు అధ్యక్షులు మాచర్ల కనకయ్య, రవి, దేవేందర్, బాలకృష్ణ, సురేందర్, అశోక్, శశి కుమార్, సతీష్, సందీప్, సురేష్, కుమార్ రెడ్డి, యాకుబ్, ఉపేందర్, దీపక్ పటేల్ తదితరులు పాల్గున్నారు.

# అర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

హుస్నాబాద్‌నుఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా , మహాసముద్రం గండిని పాపన్న గుట్టను అర్యాటక కేంద్రాంగా మార్చుతా

మంత్రి పొన్నం ప్రభకర్ గౌడ్



**ప్రజాపక్షం హుస్నాబాద్:** అర్యవైశ్యులు అన్ని రంగాల్లో రానించాలని తెలంగాణ బి సి రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు పిలుపు నిచ్చారు. అది వారం హుస్నాబాద్ పొతారం లోని శుభం గార్‌డెన్‌లో జరిగిన అర్యవైశ్యజిల్లా మహాసభమరియు నూతన అధ్యక్షుని ప్రమానస్వీకార కార్యక్రమానికి అయన ముఖ్యఅతిధిగా పాల్గోన్ని నూతన అధ్యక్షునిగా పట్టణ నానికి చెందని తనుకు అం.నేయులుచే ప్రమాణస్వీ కారం చేయించారు. అనంతరం కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైశ్యులురాజకీయంలోను వ్యాపారరం గంలో రాణించడం నాకు చాల సంతోషంగా ఉందని అన్నారు. వైశ్యులకు నియోజకవర్గంలోని రెండు దేవ స్తానాల చైర్మెన్ పదవులు ఇచ్చి వారిక సరైన గుర్తింపు నిచ్చానినఅ న్నారు. ఈ సందర్భంగా అర్యవైశ్య భవనంలో కళ్యాణ మండపం ఏర్పటుకు 45 లక్షలు ఇచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సుజాతతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గోన్నారు.

**మహాసముద్రం గండిని , పాపన్న గుట్టలను పర్యా-టక కేంద్రంగా తీర్చిదిద్దుతా,**

హుస్నాబాద్ నియోజకవరంగంను అన్ని రంగాల్లో అభి వృద్ధి చేసి మహాసముద్రం గండిని , పాపన్న గుట్టలను 10 కోట్లతో పర్యాటక కేంద్రాంగా తీర్చిద్దిటకు ప్రతిపా దనలు పంపించామని పేర్కోన్నారు. అలాగే ఎల్లమ్మ చెరువు, గౌరవెల్ల ప్రాజుక్టును పూర్తిచేసి అన్ని విధాల అభివృద్ధి చేసి కొత్త శోభను తీసుకువస్తాన్ని అన్నారు. అనంతరం మండలంలోని ని పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపన చేశారు. అలాగే కూచనపల్లిలో 5 లక్షతో రోడ్డుపనులకు మరియు పందిల్లనుండి పొట్లపెల్లికి రెండు వరుసల రోడ్డు 3.95 లక్షలతో తారురోడ్డుకు పనులకు శంకుస్తాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిలా గ్రందాలయ చైర్మెన్ కేడం లింమూర్తి, మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి ,వైస్‌చైర్మన్ చందుతో పాటు కాంగ్రేస్ నాయకులు పాల్గోన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికీ రేషన్‌కార్డులు అందిస్తాం

-సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు అందించనున్నట్లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్‌కార్డులు మంజూరు ప్రక్రియ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హు డికి రేషన్‌కార్డులు అందచేయటం జరుగుతుంద న్నారు.జిల్లాలో ఇప్పటికే ఉన్న కార్డులు ఎప్పటిలాగే కొన సాగుతాయన్నారు. కులాల సర్వే జాబితా ధృవీకరణ ఆధా రంగా రూపొందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలి స్తారన్నారు. నిర్ణిత ధృవీకరణ తర్వాత అర్హులైన సభ్యులంద రికి కొత్త రేషన్‌కార్డులు జారీ చేయబడుతాయన్నారు. దీర్ఘ కాలికంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించను న్నట్లు తెలిపారు.ఈ ధృవీకరణ ప్రక్రియ కేవలం కుల సర్వే జాబితాకే పరిమితం కాదన్నారు. మీ సేవాలో రేషన్‌కా ర్డులు సభ్యుల చేర్పుల కోసం దీర్ఘకాలికంగా పెండింగ్‌లో 34323 దరఖాస్తులున్నాయన్నారు. ప్రజాపాలనలో నూత నంగా వచ్చిన దరఖాస్తులను అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తారన్నారు. ప్రస్తుత కులగణన జాబితా పరిధిలో రానివారు ఇప్పటికే సమర్పించిన సభ్యులు, ఏ పరిధిలోనికి రానివారు కొత్త రేషన్‌కార్డులకు గ్రామసభ, వార్డు సభ సమావేశాల్లో జనవరి 21 నుండి 24 వరకు తాజా దరఖా స్తులను సమర్పించవచ్చునన్నారు.

రాష్ట్రంలో అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రేషన్‌కా ర్డుల జారీ నిరంతరంగా సాగే కొత్త ప్రక్రియ అని కలెక్టర్ మనుచౌదరి తెలిపారు.



# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి

**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరు పతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరు పతి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుచేసిన రేవంత్ రెడ్డి పరిపాలన తీరును చూసి ఓర్వలేక కేటీఆర్,హరీష్ రావులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ముందుకు దూసుకుపోతున్న రేవంత్ సర్కారును నిత్యం గ్లోబల్ ప్రచారంతో కేటీఆర్, హరీష్ రావు లు మాట్లాడుతున్న మాటలను ఈ రాష్ట్ర ప్రజలు నిత్యం గమనిస్తూనరన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రజ లందరూ బ్రహ్మరథం పట్టాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణు లు ప్రజలతో నిత్యం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడా లని ఆయన పార్టీ వేణులకు పిలుపునిచ్చారు.

# హిందూ ముస్లింలు అందరూ సామానులే

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో మజీద్ ఈ తవక్కల్ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన విజిట్ అవర్ మజీద్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో ఐక్యత, శాంతి, సామరస్యం మర సోదరభావం పెంపొందించడా నికి ఇట్టి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమ ఉద్దేశం ఇస్లాం ముస్లిం ల పట్ల ఉన్నటువంటి అపోహలు తొలగి, సమాజ శ్రేయస్సుకు అందరినీ ఒకేతాటిపైకి తీసుకురావాలి అన్నారు. హిందువులు ముస్లింలు అనే భేదాభిప్రాయం లేకుండా అందరూ కలిసి ఉండాలని వారు తెలిపారు. హిందూ ముస్లింలను రెచ్చగొట్టే వాళ్లను గుర్తించి వారికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో సదర్ ఎండి ఖంరోద్దీన్, తాజుద్దీన్, అఫ్జల్, బియా బానీ, గౌస్, కమ్రుద్దీన్, రఫిక్, గఫూర్, రాష్ట్ర అధికార ప్రతి నిధి గాజర్ల అశోక్ ,కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు కోట గిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, దాస రపు సదానందం, శాస్త్రల కిరణ్, ఆడెపు సంపత్, కత్తి సంపత్, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీని వాస్,కొయ్యల చిరంజీవి, బొల్లికొండ రాజయ్య, నాంపల్లి వీరేశం, వ్యాసనవేణి సతీష్ రావు, పెరుమాండ్ల క్రాంతి, పున్నమనేని ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణ అమలు కోసం హైదరాబాద్‌కు తరలివాలి




**ప్రజాపక్షం/ధర్మసాగర్:** ఎస్సి వర్గీకరణ అమలుమ కోసం హైదబాద్‌కు ఫిబ్రవరి7నప్రతి ఒక్కరూ తరలి రావాలని ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మ సాగర్ మండలకేంద్రములోని ఎస్సి కాలని నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బారి ర్యాలి మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వ ర్యంలో అదివారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ప్రజా కవి మిట్టపల్లి సురేందర్,మాజీ ఎంఎల్ఎలు కొండేటి శ్రీధర్,కాజీపేట లింగన్న విచ్చేసి మాట్లాడుతూ.ఎస్సీ వర్గీక రణ అమలుకోసం మందకృష్ణ మాదిగా ఫిబ్రవరి 7న ప్రతి ఒక్కరూ హైదరబాద్‌కు తరలి రావాలని కోరారు.30సవత్సరాలనుండి ఎస్సి వర్గీకరణ అమలు కోసం అనేక పోరాటలు చేయటం జరిగిందని వారి పోరాటల ఫలితంగా తుది దశకు పోరాటం చేరుకోవాటం జరిగిందని అన్నారు.లక్ష డప్పులతో వెయి గోతులతో భారీ ప్రదర్శనను విజెవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమములోవరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యధర్శి బోల్లం సదయ్య జర్న లిస్టులు అకునూరి బ్రదయ్య,కోట్టే శ్రీనువాస్,కోట్టే సుదాకర్ లేనిన్,బోడ్డు కరియప్ప,పపుల్‌కూ మార్,బొలేకపాక రాజేష్,విజయ్,ఇమ్మాడి సునిల్, ఎమ్మార్పీస్ రాష్ట్రనాయకులు పుట్ట బిక్షపతి,గంగా రపు శ్రీనువాస్,శాంతిసాగర్,వివిధ పార్టీల నాయకులు బోడ్డు ప్రభుదాస్,నిమ్మసుద ర్శన్‌రెడ్డి,కూనుర్‌రాజు,బోడ్డువాసుదేవ్,కొలిపక రమేష్,రోండిరాజు,సోంపల్లి అన్వేష్ తదితరులు పాల్గోన్నారు.

# మల్లన్న దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

* ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లాలి

-మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** మల్లన్న దేవుని దయతో రాష్ట్రం సుభీక్షంగా ఉండాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట మండలం ఇర్కోడ్ గ్రామంలోని మల్లన్నదేవుని ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకకల్యాణార్థం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఇర్కోడ్ మల్లన్న ఉత్సవాలు జరగటం సంతోషంగా ఉందన్నారు. ఇర్కోడ్ మల్లన్నను దర్శించుకుంటే కొమురవెల్లి మల్లన్నను చూసినంత ఆనందం కలిగిందన్నారు. అందరి పుణ్యఫలం దక్కాలని, ప్రజలందరు సుఖ సంతోషంగా ఉండాలన్నారు. సిఎం కెసిఆర్ కృషితో ఈ ప్రాంతం కాళేశ్వర జలాలతో రంగనాయక్ సాగర్ విరజిల్లుతుందన్నారు. ఆనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఆనంతరం ఇర్కోడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ దేవాలయం, హనుమాన్ ఆలయాలను మాజీ మంత్రి హరీష్‌రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి. మాజీ జడ్పిటిసి శ్రీహరి, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పథకాల అమలు సర్వేకు ప్రజలు సహకరించాలి

స్థానిక ఎంపిడిఓ జయశ్రీ



**ప్రజాపక్షం/చిట్యాల:**మండలం లోని గ్రామాల ప్రజలు నాలుగు పథకాల సర్వేకు వచ్చిన అధికారు లకు తప్పనిసరిగా సహకరించా లని స్థానిక ఎంపీడీవో జయశ్రీ చిట్యాల మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తెలిపారు. ఎంపీడీవో జయశ్రీ ఆదివారం ప్రజాపక్షంతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో నాలుగు పథకాలు ఈనెల 26న ప్రవేశ పెడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకా లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేయబోతున్న సర్వేలో భాగంగా గ్రామాలలోని ప్రజలు ఇంటింటికి సర్వే కు వచ్చిన క్రమంలో తప్పనిసరిగా అధికారులకు సహకరించలన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కార దిశగా పనిచేస్తామన్నా రు. గ్రామాలలోకి సర్వేకు వెళ్లిన అధికారులు కూడా ప్రజలతో మ మేకమై పథకాల అమలు గూర్చి తెలిపే విధంగా సమన్వయంతో స ర్వే పూర్తి చేయాలని అటు ప్రజలను ఇటు అధికారులను కోరారు.

# టీచర్ రాములుపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం–జనగామ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు కె రాములుపై డిసెంబర్ 23న ఆకారణంగా దాడి చేసిన వ్యక్తులకు కఠినంగా శిక్షించాలని టిఎస్ యూటిఎఫ్ జనగామ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి చంద్రశేఖర్‌రావు, ఎం వెంకటేష్ ఒక ప్రకటన చేస్తూ గత నెల 21న ప్రధానాపాధ్యాయులు కె రాములు విద్యాబోధన చేస్తున్న క్రమంలో పొరపాటున అయ్యప్ప మాల వేసుకున్న 8వ తరగతి విద్యార్థిక కాలు తగిలిందనే కారణంతో డిసెంబర్ 23న గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారన్రాను. ఉపాధ్యాయులు రాములును అసభ్య కర పధజాలాలతో దూశిస్తూ విద్యార్థి కాళ్లు మొక్కించి అవమాణిం చారని, పాఠశాలలో పర్నీచర్ ధ్వంసం చేశారని, పోలీసులకు ఫిర్యాదు చేయగా బెదిరించి ఫిర్యాదు వాపస్ తీసుకునే విధంగా చేశారన్నారు. ప్రధానాపోధ్యాయుడు రాములుపై దాడి చేసి అవ మానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డమాండ్ చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ముగింపు అతిథిగా ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** ప్రధానోత్సవం లో ఎమ్మెల్యే సునీత రెడ్డి క్రీడల్లో గెలుపు ఓటమిలో సహజమేనని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమె చేతుల మీదుగా క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటమి చెందిన క్రీడాకారులు దిగులు చెందకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల శరీర దృఢత్వంతో పాటు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. క్రీడల వల్ల ఒకరి మధ్య ఒకరికి స్నేహ భావం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, నాయకులు క్రీడాకారులు ఉన్నారు.



## సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

### జడ్పి సీఈవో ఎల్లయ్య

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా రేషన్ కార్డుల సర్వేలో భాగంగా మండలంలో చిల్వర్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆదివారం జెడ్పి సీఈవో ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందే విధంగా సర్వే నిర్వహించాలని ఎలాంటి తప్పులు దొరలకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. హేయ్ నా వెంట ఎంపీడీవో చంద్రశేఖర్ ఎంపీ ఓ లింగప్ప తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం ఏడుపాయల కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 10మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం భక్తుల భద్రత దృష్ట్యా ఏడుపాయల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానిస్టేబుళ్లు యాదగిరి, హోంగార్డు మల్లేశం, తదితరులున్నారు.

# స్థానిక ఎన్నికల్లో సంఘటితంగా పని చేయాలి

### బిజెపి ముఖ్య నాయకుల సమావేశం



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు అజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం మనోహరాబాద్ మండల భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని సీనియర్ బిజెపి నాయకులు కార్యకర్తలకు పార్టీ విధి విధానాల గురించి వివరిస్తూ,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పని చేయడంతో పాటు, పోటీకి సైతం సిద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బూత్ అధ్యక్షులను సీనియర్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అజయ్ కుమార్, మండల నాయకులు కొల్తూరి నరేష్ గౌడ్, సింగం శ్రీకాంత్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, బాలకృష్ణ, కుంట మహేష్, మల్లేష్, నర్సింలు, దుర్గేష్, రాజేష్, భూపాల్ రెడ్డి, కిరణ్, శ్రీకాంత్, రితేష్, విజయ్, ఏమనాగరాజు, యాదగిరి, శివగౌడ్, మురళి యాదవ్, పవన్ దాస్, అభిలాష్, ప్రవీణ్, నాగరాజు, మండలంలోని అన్ని గ్రామాలు క్షేత్ర స్థాయి కార్యకర్తలు, బీజేపీ మండల మోర్చల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఎఎంసి చైర్మన్ జన్మదిన వేడుకలు..



**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పులి కృష్ణ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ అవరణం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.అదే విధంగా గాగిళ్ళాపూర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మది వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం వృధ్ధాశ్రమంలో వృద్దులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోచయ్య,శ్రీనివాస్ రెడ్డి,నర్సయ్య,వినయ్,మల్లికార్జున్,మాధవరావు,సాజిద్,రాజు,శంకర్,శ్రీనివాస్, సంతోష్,రవిందర్ రెడ్డి,పర్శరామ్, సాగర్, సంతు, శ్రావణ్,చందు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ... త్యాగం ప్రేమ, సేవాభావం అలవర్చుకోవాలి

### డాక్టర్ హరినాథ శర్మ



**ప్రజాపక్షం/గజ్వేల్:** సేవ, త్యాగం, ప్రేమ అనే గుణాలే దైవానికి మనిషిని చేరువ చేస్తాయని విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చెప్పెల హరినాథశర్మ పేర్కొన్నారు. ఆదివారం మర్పడగ శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో తూర్పు గోదావరి జిల్లా విజయదుర్గా పీఠాధిపతులు వెదురుపాక గాడ్ 89వ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనబాహుళ్యంలో ధార్మిక భావ వికాసానికి వెదురుపాక గాడ్ బోధనలు దారి చూపిస్తాయని అన్నారు. తరతమ బేధం లేకుండా మానవులందరూ ఒకే కుటుంబం అన్న భావనతో జీవించాలన్నదే వెదురుపాక గాడ్ ఆశయమని తెలిపారు. అవధాన రంగంలోనూ, పద్య కవితా మాధ్యమం ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న అవుసుల భాను ప్రకాష్ కు విజయదుర్గా ధార్మిక పురస్కారం అందించినట్లు స్పష్టం చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ కవయిత్రి మంచినీళ్ళ సరస్వతీ రామశర్మ మాట్లాడుతూ, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా మర్పడగ విజయదుర్గ భాసిస్తోందని, క్షేత్రాన్ని సందర్శించే భక్తులు పొందే అలౌకిక ఆనందమే క్షేత్ర పవిత్రతకు తార్కణమని తెలిపారు. పురస్కార గ్రహీత అవుసుల భానుప్రకాష్ మాట్లాడుతూ అమ్మవారి దయతో లభించిన పురస్కారం వల్ల బాధ్యత ద్విగుణీకృత మైందని, సమాజ నిర్మాణంలో కవులు, రచయితలది బాధ్యతాయుతమైన పాత్ర అన్న స్పృహతో రచనలు చేయాలని అన్నారు. ఈ సభ సందర్భంగా డాక్టర్ రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన శిశు వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు రెండు వందల మంది పసిపిల్లలకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎంపిక చేసిన వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిత బాలా రాజేశం, సురేందర్ రెడ్డి, గట్టు విఠల్, మర్యాల రవీందర్, నరసింహా రెడ్డి జిల్లా సతీష్ కుమార్, కొత్త కృష్ణ, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలో 'శ్రీవిద్యా స్కూల్' ప్రభంజనం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఉమ్మడి జిల్లా స్థాయి అబాకస్ పరీక్ష లో పాపన్నపేట శ్రీ విద్యా విద్యార్థినిలు ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి మూడు క్యాటగిరిలలో జిల్లాస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ లు సాధించారు. సంగారెడ్డి జిల్లా కందిలో విశ్వం ఎడ్యూ టెక్ ఆధ్వర్యంలో కొత్వాల్ హైస్కూల్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉమ్మడి జిల్లా నుంచి 32 స్కూల్స్ కు చెందిన 440 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల పాపన్న పేటకు చెందిన శ్రీ స్టార్ జూనియర్ స్థాయి పరీక్షలో మొదటి ర్యాంకు సాధించింది. జూనియర్ స్థాయి లో షిజా తనాయి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించగా సీనియర్ స్థాయి పరీక్షలో ఆఫ్షా ద్వితీయ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి లో అబాకస్ పరీక్షల్లో శ్రీ విద్యా స్కూల్ విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి మూడు కేటగిరిల్లో ర్యాంక్ లు సాధించినట్లు వెల్లడించారు. అబాకస్ లో మంచి ర్యాక్ లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్, కరస్పాండెంట్ నీతలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు ప్రియాంక, అనురాధ, దుర్గ, స్రవంతి, ఇందిరా, శ్వేత లు ఉపాధ్యాయ బృందంను అభినందించారు.

## చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చాటాలి




**ప్రజాపక్షం/గజ్వేల్:** చదువులతో పాటు ఆటల్లోనూ ప్రతిభ చాటాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, తొగుట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. అహ్మదీపూర్ లో యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో వారు పాల్గొన్నారు.ఫైనల్ మ్యాచ్ వెంకట్రావు పేట కుకునూర్ పల్లి జట్ల మధ్య జరగగా,విన్నర్ గా వెంకట్రావుపేట, రన్నర్ గా నిలిచిన కుకునూర్ పల్లి జట్ల కెప్టెన్ లు లింగంపేట శివకోటి, అఖిల్ పాషా లకు ట్రోఫీ తో పాటు నగదు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు రవి, నాగరాజు, రాజ్ కుమార్, కరుణాకర్, డప్పు ప్రశాంత్, పోతరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రేషన్ కార్డుల ఫీల్డ్ వెరిఫికేషన్ పరిశీలన



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** ఆదివారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కౌడిపల్లి మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతు భరోసా రేషన్ కార్డుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులు పథకాల లబ్ధిదారులు ఈ ప్రక్రియ ద్వారా తమకు అందే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశం అధికారులు పాల్గొన్నారు.

## యువజన భవన నిర్మాణంలో నాణ్యత లోపం



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యువకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని గత ప్రభుత్వంలో సుమారు 2 సంవత్సరాల క్రితం గడ ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి 20 లక్షల రూపాయలు మంజూరు చేసి యువకుల కోసం యువజన భవనము నిర్మిం చారు. నిర్మించి 2 సంవత్సరాలు పూర్తి అవ్వకముందే నాణ్యత లోపం వల్ల శనివారం అర్ధరాత్రి భవనము స్లాబ్ కూలిపోయినట్లు నేచర్ ఐకాన్ యువకులు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నాయిని ఉదయ్ రంజాన్ గౌడ్ మాట్లాడుతూ, భవనము స్లాబ్ కూలిన సంఘటనలో విద్యార్థులకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భవనము మరమ్మత్తులు చేయించి నాసిరకమైన వస్తువులును వినియోగించి భవనము నిర్మించిన కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్య క్రమంలో నేచర్ ఐకాన్ యువకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ప్రియదర్శని క్లబ్ ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొం డ మండల కేంద్రంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పోరాండ్ల రాజు కుటుంబాన్ని ప్రియదర్శని క్లబ్ కన్వీనర్ చల్ల రగోతమ్ రెడ్డి తన బృందంతో పరామర్శించి రెండు వేల రూపాయలు, 50 కేజీల బియ్యాన్ని, ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని క్లబ్ అధ్యక్షుడు బండ రంజాన్ రెడ్డి, కో కన్వీనర్ గోరంట్ల వెంకట నారాయణ, గౌరవ సభ్యులు ముసిన సారయ్య, నేతుల సారంగ పాణి, వనం ఏకాంతం, తాళ్లపల్లి భాస్కర్ గొల్లపల్లి సోమేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బాధిత కుటుంబానికి భారత రాష్ట్ర సమితి నాయకులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ వీరభద్రం, తదితరులు 150 కేజీల బియ్యాన్ని అందించారు.

## రామచంద్రం మృతి బిఆర్ఎస్‌కు తీరనిలోటు

* రామచంద్రం పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, చిన్నకోడూరు మండల మాజీ ఎంపిపి ,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ నమూండ్ల రామచంద్రం ఆనారోగ్యంతో చెందారు. ఆదివారం మాజీ మంత్రి హరీష్‌రావు రామచంద్రం మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ,ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ రామచంద్రం మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మంచి నాయకున్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి ప్రగాడ సానుబూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అంజి రెడ్డి, రాదకిషన్‌శర్మ, సత్యనారాయణ రెడ్డి,సదానందం. కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల నాయకులు ఎమ్మెల్యే కి వినతి పత్రం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రధానమైన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగ రాజు కి ప్రజాసంఘాల నాయకులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్ మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ప్రజాసంఘాల నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రధానమైన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నివాసంలో కలిసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశామన్నారు. వర్ధన్నపేటలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేట్ మార్కెట్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయించాలని, వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లం దాస్ కుమార్ టాస్, జిల్లా కన్వీనర్ టైటికాయల వివేక్, నాయకులు కంజర్ల రాజు, బొక్కల గణేష్, మంజునాథ్, రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారుల ప్రదర్శనను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఈనెల 20న వరంగల్, హనుమకొండ జిల్లాల డప్పుల కళాకారుల ప్రదర్శనను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దళితరత్న కళ్లెపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ అన్నారు. నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం రోజున డప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పుల ప్రజాప్రదర్శనకు ముఖ్య అతిథులుగా దండోరా దళపతి మందకృష్ణ మాదిగ హాజరవుతారని, వరంగల్ జిల్లా లోని 13 మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, డప్పు కళాకారులు, కవులు, గాయకులు, వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు తడుగుల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, డప్పు కళాకారుల డివిజన్ అధ్యక్షులు అబ్బ దాసి యాకయ్య, మునిగే యాకయ్య మాదిగ, డప్పు కళాకారుల నర్సంపేట ఇన్చార్జి కొలకనూరు నిరంజన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు, డప్పు కళాకారులు కన్నం మదర్, అబ్బదాసి అశోక్, కన్నం కుమార్, గుండె చంటి, జన్ను శ్రీకాంత్, కన్నం సతీష్, అబ్బదాసి అశోక్, అబ్బదాసి సాగర్, జన్ను శ్రీను , సాంబయ్య, బొక్కల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామిలు అన్నారు. కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సిఐటియు అఖిల భారత రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం వర్గ సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ ఉరుసుగుట్ట సిఐటియు కార్యాలయంలో జిల్లా సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈసమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏం సాగర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామిలు ప్రసంగించారు. వ్యవసాయ కార్మికులు జీవనాధారంపై పాలకులు నిరంతరం దాడి చేస్తున్న నేపథ్యంలో జనవరి 19న బలోపేతం చేయడం కోసం సమైక్య పోరాటాలు కార్మిక కర్షక ఐక్య దినంగా జరపాలని సంయుక్తంగా నిర్ణయించాయించారు. దీన్ని కార్మిక, కర్షక రాబోయే రోజులలో కొత్త దిశగా ఐక్య పోరాటాల నిర్వహించాలన్నారు. 42 సంవత్సరాల క్రితం జరిగిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ గత 10 సంవత్సరాల నుండి బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి నేటి వరకు కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తూ, చట్టాలను యజమానులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి, రైతాంగాన్ని కార్మిక వర్గాన్ని నట్టేట ముంచే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. గత సంవత్సరం రైతులకు నల్ల చట్టాలను తీసుకొచ్చి స్వేచ్ఛ మార్కెట్లకు లేకుండా చేసే ప్రయత్నం చేస్తే 13 నెలపాటు ఢిల్లీలో రైతాంగం పోరాటం చేస్తే దిగివచ్చిన బిజెపి ప్రభుత్వం మళ్లీ హక్కులను కాలరాసే విధంగా చట్టాలను తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. కొత్త రాజ్యాంగాన్ని సృష్టించి, మరొకసారి దేశాన్ని పేదరికంలో నెట్టి రైతు రంగాన్ని కార్మిక వర్గాన్ని వ్యవసాయ కూలీలను దుర్భరమైన జీవితంలో నెట్టే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకోసమే రాబోయే రోజులలో ఈ చట్టాలను రక్షించుకోవడం కోసం, రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు మద్దూరు రవీందర్, సదానందం, అంకటి శ్యాము, రాఘవరెడ్డి, జుబేదా, జహీదా, ఇస్మాయిల్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల నర్సిరెడ్డి, రైస్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా నర్సిరెడ్డి, స్వప్న రఘుపతి, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టపాక రాజేందర్, మురళి, మహబూబ్ ,మల్లేశం, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు 'సేఫ్టీ కిట్స్' పంపిణి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం మున్సిపల్ చైర్మన్ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. నూతన వస్త్రాలు, చెప్పులు, కొబ్బరినూనె, సబ్బులు,సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, సిపిఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, కౌన్సిలర్లు పోతురాజు,బానోత్ హరిసింగ్,బోనగిరి గంగాధర్, డౌలాగర్ శంర్, కర్పూరపు గోపి, అంబాల శివకుమార్,ఖలీల్,భూక్య రవి, సానిటరి ఇన్స్‌పెక్టర్ కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## 21న జిల్లా స్థాయి ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష

**ప్రజాపక్షం/మరిపెడ :** ఈనెల 21 మంగళవారం మహబూబాబాద్ ఏకశిలా ఏంజెల్స్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలని ఎల్టా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ తెలిపారు. ఎల్టా( ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్), ఎల్టా తెలంగాణ, ఎన్‌సిఇఆర్‌టి తెలంగాణ, భారతి ఫౌండేషన్ సహకారంతో జిలాలో 8,9 తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యాలను మెరుగుపర్చడానికి ఆంగ్ల ఒలంపియాడ్, ఎలక్యూషన్ పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ, ఎయిడెడ్, జిల్లాపరిషత్, మోడల్, కెజివిబి పాఠశాలల ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్స్, హెచ్ఎంలు మండల స్థాయిలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే పోటీపరీక్షలకు పంపించాలని, ఆంగ్ల ఉపాధ్యాయులకు సహకరించి ఈ ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలని రామ్మోహన్ కోరారు.

## డిగ్రీ కళాశాల స్థలం కబ్జా నిందితులను కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** డిగ్రీ కళాశాల స్థలం కబ్జా చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మాజీ సొసైటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాయి రవి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మన నర్సంపేట డిగ్రీ కళాశాల అటానమస్ కళాశాలగా తీర్చిదిద్ది, కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న తరుణంలో కొంతమంది కబ్జాదారులు కళాశాల స్థలంపై సంక్రాంతి సెలవుల సమయంలో చదును చేయడం వెనక ఎవరి హస్తం ఉందో ఆర్డీవో, పోలీస్‌లు విచారణ చేపట్టి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రిలే నిరాహార దీక్షలకు సిపిఎం సంఘీభావం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంగా నస్కల్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ దీక్షలకు సంఘీభావంగా మెదక్ జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జీబ్ జాత బృందం రిలే దీక్షకు సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నస్కల్ గ్రామం తోపాటు చుట్టూ నాలుగు గ్రామాల ప్రజలు రోడ్డు బాగోలేదని అనేక ఇబ్బందులు పడుతూ గత సంవత్సర నరకాలంగా అనేక అవస్థలు పడుతూ యాక్సిడెంట్లకు గురై ప్రాణాలు పోతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు తొమ్మిదో రోజుకు చేరిన ప్రభుత్వం ఎలాంటి పనులు ప్రారంభించకపోవడం శోచనీయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు నర్సక్క సిపిఎం పార్టీ జిల్లా బాధ్యులు మల్లేశం వారి బృందం ఎల్లయ్య రాజు రమేష్, నవీన్, సంజీవ్ ఎల్లం సిద్ధిరాములు, మైసయ్య, దుర్గయ్య, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ టి ఆర్ వర్ధంతి

**ప్రజాపక్షం ,హుస్నాబాద్:** తెలుగు దేశం పార్టీ వ్యస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకమరావు 29 వర్ధతిని శనివారం హుస్నాబాద్ పట్టణంలో అక్కన్నపేట చౌరస్తాలో తెలుగు దేశం పార్టీ నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్చి బత్తుల శ్రీనివాస్ అధ్వర్యంలో అయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి అంద్రప్రదేశ్‌లో తెలుగు ప్రజల కోసం తెలుగు దేశం పార్టీ స్థాపించి 9నెలల్లోనే అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా అధికారం చెపట్టి తెలుగు ప్రజల గుండేల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన నాయకుడని శ్రీనివాస్ అన్నారు. అందుకు రామారావు అశయ సాధక కోసం మరో మారు తెలంగాణ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో టిడిపిని అధికారంలోకి రావాడానికి ప్రతి ఓక్కరు ముందుకు వచ్చి పార్టీ అభివృదికి కృషిచేయాలని అయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వరియోగుల శ్రీనివాస్, మహ్మద్ షారుక్, రవిందర్, మల్లగౌడు, హసన్, నర్సిరెడ్డి, వెంకటేశ్, పెండ్యాల ఐలయ్య తదితరులు పాల్గోన్నారు

# కలిసికట్టుగా పనిచేస్తూ ప్రభుత్వాన్ని నిలదీయాలి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పార్టీలోని కార్యకర్తలు, నాయకులు అందరు కలిసికట్టుగా పనిచేస్తూ ప్రభుత్వాన్ని నిలదీయాలని జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం యశ్వంతాపూర్‌లోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయడంతో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, ప్రతి పథకం పేదవాడికి అందెలా చేయాలన్నారు. ఇందు కోసం కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలన పేరుతో కాలం వెళ్లదీస్తుంది తప్ప పథకాలను అమలు చేయడం లేదన్నారు. స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ గెలుపును ప్రతి ఒక్కరు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, అధిక స్థానాల్లో గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల నర్సింగరావు, పెద్ది రాజిరెడ్డి, శ్రీనునాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ఎల్లారెడ్డిపేట మండల స్పోర్ట్స్ క్లబ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం బహుమతులను అందించారు.టోర్నమెంట్ లో గెలిచిన వివి ధ టీంలకు సిఐ శ్రీనివాస్‌గౌడ్,ఎస్ఐరమాకాంత్,సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి చేతుల మీదుగా వివిధ జ ట్టులలో గెలు పొందిన విజేతలకు షీల్డ్స్ అందచేశారు.చదువుతో పా టు యువకులకు క్రీడలపై ఆసక్తి కనబర్చాలని తెలిపారు.యువకు లు అన్నిరంగాలలో ఉత్సహంగా రాణించాలని గుండారపు కృష్ణారె డ్డి చెప్పారు. కార్యక్రమంలో యువకులు,గ్రామస్థులు,ప్రతినిధులు ఉన్నారు.

# లబ్ధిదారులకు సియం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం / సారంగాపూర్ :**జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలానికి చెందిన లబ్దిదారులకు సియం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరూ అయిన చెక్కులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ సియం రిలీఫ్ ఫండ్ నిరు పేదలకు ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ రామచందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామడుగు రవి, సీనియర్ నాయకులు పూర్ణచందర్ రెడ్డి, రాజారెడ్డి, ప్రేమానందం, హరీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**ప్రజాపక్షం/టేకుమట్ల :**టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామనికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసి మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం, బిళ్ళకంటి రాజేశ్వరరావు తల్లి బిళ్ళకంటి రమణమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మాజీ ఎంపీటీసీలు బిక్కినేని అనిత సంపత్ రావు, పోలుదాసరి రాజేశం, బిక్కినేని సర్వోత్తమ్ రావు, బిళ్ళ కంటి జగపతి రావు, రామ్ చందర్రావు, సంఘీ కుమార్, యూత్ నాయకులు ప్రవీణ్ రావు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## కోటగిరి సతీష్ గౌడ్



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ శాస్త్రుల సుధాకర్ అన్న (శాస్త్రాల లక్ష్మయ్య భార్య) శాస్త్రుల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సాయం కింద50కిలోల బియ్యాన్ని అందజేసి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపెల్లి వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య, మండల కోశాధికారి శాస్త్రుల కిరణ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, శాస్త్రుల సుధాకర్, సతీష్ రావు, దాసరి కుమార్, అనవేణి మొగిలి యువజన కాంగ్రెస్ నాయకులు నూనెటి రమేష్, మధుకర్, నానవేణ రాజు, పండుగ అజయ్, కోడారి రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/సారంగాపూర్:**జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల మాజీ సర్పంచ్ పాంపర్తి లింగయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుమారుడు మహేష్‌ను, కుటుంబ సభ్యలను జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, నాయకులు తోడెటి శేఖర్ గౌడ్, మరిపెల్లి రాజేశం, మైదం ప్రభాకర్, తోట లక్ష్మ ణ్, తేలు ప్రమోద్, మామిడి రాజు, కొంగరి లింగారెడ్డి, ముదిగం రాజేందర్ తదితరులు ఉన్నారు.

# ఎస్ఐ సుధాకర్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల పోలీసు స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దాసరి సుధాకర్‌ను ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు, జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, ఎడ్ల రాజు, శ్రీపతి రవి, బొడ్డు రాజేందర్, సాద సుదర్శన్, కరట్ల పెల్లి సాయికిరణ్, స్వామి, సునీత రెడ్డి, ప్రభాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం /గొల్లపల్లి :**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలోని నిరు పేద కుటుంబానికి చెందిన భీమ నరసయ్య గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్నారు .వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు అవారి చందు ఆదివారం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆవారి చందు మాట్లాడుతూ చిన్న సహాయమే అయినప్పటికీ పేషెంట్ కి ఎంతోకొంత వైద్యశాల ఖర్చులకు ఉపయోగపడతాయనే ఉద్దేశంతో ఇవ్వడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ఆవారి చందు ,గ్రామ యువకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బార్‌అసోసియేషన్ క్రికెట్ జట్టుపై నిజామాబాద్ విజయం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలో బోధన్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టుపై జిల్లా బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టు విజయం సాధించింది. బోధన్ జట్టు సమ్మయ్య నాయకత్వంలో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన బోధన్ 20 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి మొత్తం 128 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ 11.2 ఓవర్లలోనే 129 పరుగులు చేసి విజయాన్ని మూటగట్టుకుంది. న్యాయవాది సుజిత్ 64 పరుగులు చేసి ఆల్‌రౌండర్ ప్రతిభ కనబర్చారు. నిజామాబాద్ బార్ క్రికెట్ జట్టు కెప్టెన్ జగన్మోహన్‌గౌడ్ స్ఫూర్తిదాయకమైన ఆటను ప్రదర్శించిన వారికి అభినందనలుతెలిపారు. కార్యక్రమంలో జిల్లా జెడ్‌పిసునీత కుంచాల, జగన్మోహన్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, సురేష్, విఘ్నేష్, సుజిత్, ఉదయ్‌కృష్ణ, దీపక్, హమీమ్, ప్రమోద్, వెంకటేశ్వర్, ప్రకాష్, నాయక్ పాల్గొన్నారు.

# మహా బిల్వవృక్షాల పెంపకం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :**ప్రసిద్ధిగాంచిన శ్రీకనక సోమేశ్వర స్వామి కొండ కింద మహా బిల్వ వృక్షాలైన ఏకబిల్వం బహుబిల్వ ఉసిరి సంపంగి మొక్కలను ఆదివారం నాటారు. ఈ మేరకు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు శ్రీ సంఘ పెల్లి సుధాకర్ శర్మ సహకారంతో స్థానిక పురోహితులు బాల్యపెల్లి సుధాకర్ శర్మ తారాదేవిల సహకారంతో 108 మొక్కల పెంపకం శివ స్వాములు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాజన్న భక్తులు శివ భక్తులు శివరామకిషన్ భూమారెడ్డి, శివదీక్షా స్వాములు నల్ల రాజ రెడ్డి, రమేష్ రెడ్డి, నగేష్, రమేష్, దివాకర్ తదితరులు ఉన్నారు.